ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 31.03.2026 సమయం : 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు, రేపు బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటిస్తారు.

2. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు గుజరాత్ లోని కోబా తీర్థ్‌లో సామ్రాట్ సంప్రతి మ్యూజియంను ప్రారంభిస్తారు.

3. భగవాన్ వర్ధమాన మహావీర్ జయంతిని ఈరోజు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న గువహతిలో జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

---------------------------------

**PREZ-BIHAR KARNATAKA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు, రేపు బీహార్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. తన పర్యటనలో భాగంగా ఈ రోజు బీహార్ లోని రాజ్ గిర్‌లో ఉన్న నలంద విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్రపతి హాజరుకానున్నారు. రేపు కర్ణాటకలోని తుమకూరులో ఉన్న శ్రీ సిద్ధగంగ మఠంలో జరిగే డాక్టర్ శ్రీ శ్రీ శివకుమార స్వామీజీ 119వ జయంతి, గురువందన వేడుకల్లో ద్రౌపది ముర్ము పాల్గొంటారు.

**NSD**

----------------------------

**ADD PM- GUJARAT VISIT**

భగవాన్ మహావీర్ జన్మ కల్యాణక్ దివస్ సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు

గుజరాత్ లోని కోబా తీర్థ్‌లో 'సామ్రాట్ సంప్రతి మ్యూజియం' ను ప్రారంభిస్తారు. ఈ మ్యూజియం అద్భుతమైన జైన సంస్కృతిని, మానవాళికి జైనమతం అందించిన సహకారాన్ని ప్రతిబింబిస్తుందని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఈ మ్యూజియంలోని ఏడు విభాగాలు ఘనమైన దేశ చరిత్ర, సంస్కృతికి ప్రతిబింబమని అభివర్ణించారు. అనేక అరుదైన అవశేషాలు, జైన కళాఖండాలు, సాంప్రదాయ వారసత్వ సంపదను ఈ మ్యూజియంలో ప్రదర్శించనున్నట్లు నరేంద్రమోదీ తెలిపారు.

**NSD**

----------------------------

**PM- NETHERLANDS PM**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న నెదర్లాండ్స్ ప్రధానమంత్రి రాబ్ జెట్టన్ తో ఫోన్ లో సంభాషించారు. ఈ సందర్భంగా భారత్-నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్టం చేసే మార్గాలపై తాము చర్చించినట్లు, ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడించారు. సెమీకండక్టర్లు, భారీ నీటి ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో భాగస్వామ్యానికి ఉన్న అవకాశాల గురించి ఇరువురు నేతలు చర్చించారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని త్వరగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు.

**NSD**

----------------------------

**SHIVRAJ- RABI SEASON**

2025-26 రబీ సీజన్ లో అత్యధిక పరిమాణంలో పప్పుధాన్యాలు, నూనెగింజలను కనీస మద్దతు ధర వద్ద సేకరించేందుకు హర్యానా, ఉత్తరప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు పంపిన ప్రతిపాదనలను కేంద్ర వ్యవసాయ, శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆమోదించారు. ఈ సేకరణ ప్రక్రియ ధర మద్దతు పథకం కింద జరుగుతుందని, దీనివల్ల రైతులకు ఉపశమనం లభిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ప్రతిపాదనల ద్వారా శనగలు, కంది, ఆవాలు, కుసుమ వంటి ముఖ్యమైన పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను శాస్త్రీయంగా, పటిష్టమైన నిర్వహణతో కనీస మద్దతు ధర వద్ద సేకరించడం సాధ్యమవుతుందని మంత్రిత్వ శాఖ

వెల్లడించింది.

**NSD**

----------------------------

**DGCA-GSV MoU**

విమానయాన రంగానికి సంబంధించిన వివిధ విభాగాల్లో యువతకు శిక్షణ ఇచ్చేందుకు పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ - గతి శక్తి విశ్వవిద్యాలయం నిన్న ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై DGCA తరపున ఫైజ్ అహ్మద్ కిద్వాయ్, GSV ఉపకులపతి ప్రొఫెసర్ మనోజ్ చౌదరి సంతకాలు చేసినట్లు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, DGCA, రైల్వేలు, GSVకి చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ మంత్రి మాట్లాడుతూ... భవిష్యత్తుకై ప్రభుత్వం సిద్ధం చేస్తున్న మానవ వనరుల పరంగా ఈ ఒప్పందం మొత్తం విమానయాన రంగాన్ని మారుస్తుందని పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**PUDUCHERRY-PM INTERACTION**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మేరా బూత్, సబ్సే మజ్‌బూత్' కార్యక్రమంలో భాగంగా పుదుచ్చేరి పార్టీ కార్యకర్తలతో నిన్న 'నమో యాప్' ద్వారా సంభాషించారు. ఎన్నికల్లో విజయం సాధించాలంటే బూత్ స్థాయిని పటిష్టం చేయడం కీలకమని, ఎన్డీయే మిత్రపక్షాలతో సమన్వయంతో కృషి చేయాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తల అంకితభావాన్ని అభినందించారు. కాంగ్రెస్, డీఎంకే పార్టీలు కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆరోపించారు. ఎన్డీయే ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలు పుదుచ్చేరిలో పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి తోడ్పడ్డాయని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

**NSD**

----------------------------

**JAISHANKAR - RUSSIA**

విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ నిన్న న్యూఢిల్లీలో రష్యా ఉప విదేశాంగ మంత్రి ఆండ్రీ రుడెంకోతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో భారత్- రష్యాల మధ్య సహకారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్చలు జరిపినట్లు డాక్టర్ జయశంకర్ సామాజిక మాధ్యమ పోస్టులో తెలిపారు.ఈ చర్చలు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై కూడా దృష్టి సారించాయని జయశంకర్ పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**MAHAVIR JAYANTI**

జైన మతంలోని 24వ చివరి తీర్థంకరుడైన భగవాన్ వర్ధమాన మహావీర్ జయంతి ఉత్సవాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు. జైన సమాజంలో ఈరోజుని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. మహావీరుడి అనుచరులు ప్రార్థనలు చేస్తూ, నైవేద్యం సమర్పిస్తూ, రథయాత్రలో పాల్గొంటూ ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు. ఇది ఒక పండుగ మాత్రమే కాదు, కరుణ, ఆత్మ నిగ్రహానికి అంకితమైన ఒక జీవితానికి అందించే హృదయపూర్వక నివాళి.

**NSD**

-----------------------------

**PREZ - MAHAVIR JAYANTI**

మహావీర్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మహావీరుడు సూచించిన అహింస, సత్యం, అస్తేయం, బ్రహ్మచర్యం, అపరిగ్రహం అనే ఐదు సూత్రాలు, ప్రతి ఒక్కరినీ జీవితంలో సరైన మార్గంలో నడిచేందుకు ప్రేరేపిస్తాయని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ సూత్రాలను ఆచరించడం వల్ల ప్రజలు తమ జీవితాలను అర్థవంతంగా మార్చుకోగలరని, సమాజంలో సానుకూల మార్పు తీసుకురాగలరని అన్నారు. సమాజంలోని దురాచారాలపై మహావీరుడు తన గళాన్ని విప్పారని, మెరుగైన జీవనానికి మార్గాన్ని చూపించారని ఆయన బోధనలు ఎల్లప్పుడూ సముచితంగా ఉంటాయని పేర్కొన్నారు. మహావీరుడి సందేశాలను తమ జీవితంలో అలవర్చుకుంటూ, దేశ అభివృద్ధికై నిరంతరం కృషి చేయాలని ప్రజలకు రాష్ట్రపతి

పిలుపునిచ్చారు.

**NSD**

------------------------------

**REV. FINAL-EVE LS-NAXALISM DEBATE**

వామపక్ష తీవ్రవాదం ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధిని అడ్డుకుందని, నరేంద్ర మోదీ ప్రభుత్వ హయాంలో ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని హోంమంత్రి అమిత్ షా అన్నారు. దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుంచి విముక్తి చేసే 193వ నిబంధన కింద నిన్న లోక్ సభలో జరిగిన ఒక చర్చకు సమాధానమిస్తూ... ఆయుధాలను చేపట్టే వారితో కఠినంగా వ్యవహరిస్తామని, బుల్లెట్ కి బుల్లెట్ తోనే సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. నక్సలైట్లు 12 రాష్ట్రాలలో రెడ్ కారిడార్లు సృష్టించారని, న్యాయమైన పాలన ప్రభావిత ప్రాంతాలలో అంతమైందని పేర్కొన్నారు. వామపక్ష తీవ్రవాదం వల్ల 20వేల మంది ప్రాణాలు కోల్పోయారని, 12 కోట్ల మంది ఇలాంటి అభివృద్ధి లేకుండా పేదరికంలోనే మగ్గిపోయారని అమిత్ షా అన్నారు. 2014 తర్వాత దేశాన్ని వామపక్ష తీవ్రవాదం నుంచి విముక్తి చేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ... 596 భద్రతా పోలీస్ స్టేషన్ల నిర్మాణంతో భద్రతా వ్యవస్థను బలోపేతం చేశామని తెలిపారు. 2014లో 126 జిల్లాలుగా ఉన్న నక్సల్ ప్రభావిత ప్రాంతాలు, నేడు కేవలం రెండు జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యాయని అమిత్ షా వెల్లడించారు.

**S/B – AMIT SHAH**

**NSD**

------------------------------

**DELHI FILM FESTIVAL**

ఏడు రోజుల పాటు జరిగిన 2026 ఢిల్లీ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఈరోజుతో ముగుస్తుంది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సంధు, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, ఢిల్లీ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కపిల్ మిశ్రాల సమక్షంలో ఈ ఉత్సవ ముగింపు వేడుకలు నిన్న జరిగాయి. ఈ సందర్భంగా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ మాట్లాడుతూ... సినిమాకు మార్పును తీసుకువచ్చే శక్తి ఉందని అంటూ, అత్యంత వ్యక్తిగతమైన కథలు

కూడా సరిహద్దులు దాటి, భిన్న సంస్కృతుల ప్రజలను ఏకం చేయగలవని పేర్కొన్నారు. ఈ చిత్రోత్సవం, ప్రేక్షకులు కొత్త ప్రపంచాలను అన్వేషించేలా చేసిందని, మానవ భావోద్వేగాల అనుబంధాన్ని చాటిచెప్పిందని తరంజిత్ సింగ్ పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మాట్లాడుతూ... దేశ, విదేశాల కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఈ ఉత్సవం ఒక శక్తివంతమైన వేదిక అని అన్నారు. ఇది కేవలం సినిమా పండుగ మాత్రమే కాదని, యువతను భాగస్వామ్యం చేస్తూ వారి సృజనాత్మక శక్తిని సరైన దిశలో మలిచేందుకు చేస్తున్న ఒక గొప్ప ప్రయత్నమని తెలిపారు.

**NSD**

-----------------------------

**NT. IPL RESULT**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా నిన్న గువహతిలోని బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరిగిన మూడవ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ - చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై

8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. చెన్నై సూపర్ కింగ్స్ 128 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా, రాజస్థాన్ రాయల్స్ కేవలం 12.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. అంతకుముందు టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ బౌలింగ్ ఎంచుకోగా, ముందు బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్ 19.4 ఓవర్లలో 127 పరుగులకే ఆలౌట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ నుంచి వైభవ్ సూర్యవంశీ 17 బంతుల్లో 52 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచారు. యశస్వి జైస్వాల్ 38 పరుగులు చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ నుంచి అన్షుల్ కాంబోజ్ 2 వికెట్లు పడగొట్టారు. జేమీ ఓవర్టన్ 43 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలిచారు.

**NSD**

-----------------------------

**EVE IMD WEATHER**

మధ్య మహారాష్ట్ర, మరాట్వాడలలో రాబోయే రెండు రోజులలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఎల్లుండి వరకు ఇలాంటి పరిస్థితులే కొనసాగుతాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్, జార్ఖండ్, కేరళం, మాహే, మహారాష్ట్ర,

ఒడిశా, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్ లలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిస్తాయని పేర్కొంది. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తూర్పు రాజస్థాన్, హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, కొంకన్, గోవా, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, పుదుచ్చేరి, కోరకైల్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య రాష్ట్రాల్లో ఈరోజు ఇవే పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది.

**NSD**

----------------------------

**SHUKLA MP-I**
**31.03.2026**
**PM - NETHERLANDS PM**

Prime Minister Narendra Modi held a telephonic conversation with Netherlands Prime Minister Rob Jetten yesterday. In a social media post, Mr Modi said that during their conversation they discussed ways to further strengthen India-Netherlands ties. He added that the discussion also highlighted the potential of partnership in areas such as semiconductors, mega water projects, green hydrogen and talent mobility. Mr Modi noted that both leaders also exchanged views on the situation in West Asia and emphasized the need for early restoration of peace and stability in the region.

**CB/PRIYA/ISHANI/0415**

**SHUKLA MP-I**
**31.03.2026**

**DGCA-GSV MoU**

Directorate General of Civil Aviation-DGCA and Gati Shakti Vishwavidyalaya-GSV have signed a Memorandum of Understanding (MoU) to train youth in broad areas of Aviation, including Aviation Engineering and Aviation Management. The Ministry of Civil Aviation said, the agreement was signed by DGCA Faiz Ahmed Kidwai and Vice Chancellor of GSV Prof Manoj Choudhury. During the signing ceremony, Minister of Civil

Aviation K Rammohan Naidu, Minister of Railways Ashwini Vaishnaw and other senior officials from DGCA, Railways and GSV were present. Speaking on the occasion, the Civil Aviation Minister said that this MoUs is going to transform the overall aviation sector in terms of the workforce that the government is trying to build for tomorrow. He said, under the leadership of Prime Minister Narendra Modi, the country has witnessed tremendous success in the last 12 years. Speaking about the future of the aviation sector in the country, Mr Naidu said, the most important part in the aviation sector is how well we are able to create an aviation manufacturing ecosystem in the country, and this is something the government has focused upon. He added that the country has seen tremendous success in the last 5 years, especially in terms of Maintenance, Repair, and Overhaul (MROs), which have increased from around 160 to more than 240. In closing remarks Mr Vaishnaw reiterated that the GSV has already earned its worldwide reputation and entered in collaboration with sixty two industry partners to produce industry ready professionals. He called upon to establish a centre of excellence for precision manufacturing engineering in GSV to support the initiative of Viksit Bharat.

**CB/AMAN/0407**

**SHUKLA** **MP-I**

**31.03.2026**

**SHIVRAJ- RABI SEASON**

Agriculture and Farmers' Welfare Minister Shivraj Singh Chouhan has approved proposals from the state governments for procuring record quantities of pulses and oilseeds during the Rabi 2025-26 season at Minimum Support Price (MSP) in Haryana, Uttar Pradesh, and Karnataka. The Ministry of Agriculture and Farmers Welfare said that this procurement will be carried out under the Price Support Scheme (PSS) and will provide relief to farmers from the compulsion of selling their crops at throwaway prices. It added that through the approved PSS proposals for Haryana, Uttar Pradesh, and Karnataka, scientific and well-managed procurement at MSP of important pulse and oilseed crops like gram, masoor, mustard, and kusum (safflower) will be ensured. The total value of the approved procurement stands at more than 11,698 crore rupees, aimed at ensuring remunerative prices to farmers and preventing distress sale of produce.

The Ministry said the move will benefit lakhs of farmers across the

three states by ensuring fair prices for key pulses and oilseed crops, while strengthening food and nutritional security in the country.

**CB/ARZOO/SUPARNA/0403**

**SHUKLA:DIVYA MP-I**
**31.03.2026**

**DELHI FILM FESTIVAL (FOR MORNING AND AAJ SAVERE)**

The seven day International Film Festival Delhi 2026 will conclude today at Bharat Mandapam in New Delhi. The closing ceremony of the festival was organised yesterday in the presence of Lieutenant Governor of Delhi Taranjit Singh Sandhu, Delhi Chief Minister Rekha Gupta and Delhi Tourism and Culture Minister Kapil Mishra. Speaking at the occasion, Delhi LG highlighted the transformative power of cinema and said that deeply personal stories can resonate across cultures and borders. He noted that the festival witnessed stories traveling across languages, allowing audiences to step into unfamiliar world while discovering shared human emotions and connections.

**(S/B-TARANJIT SINGH SANDHU)**
**https://x.com/i/status/2038624430960898213**

Meanwhile, Delhi CM Rekha Gupta said, the film festival is a powerful medium for emerging artists and creatives from the country and the world to showcase their talent. She added that this event is not only a celebration of cinema but also an important effort to engage youth and channel their creative energy.

**(S/B-REKHA GUPTA)**
**https://x.com/i/status/2038624833609863168**

Our correspondent reports that the festival extended the experience into an interactive cultural exchange, blending cinema with industry networking and public engagement.

**(V/C-SHIVANG)**

***The closing ceremony of the film festival began with the national song Vande Mataram and the national anthem. Renowned Actor Anupam Kher delivered a poetic tribute to cinema, holding the audience in rare silence, while music by Artist Ricky Kej heightened the atmosphere, culminating in a powerful closing performance.***

***The week-long festival showcased more than 125 films from across the world, marking a major addition to India's global cinema calendar. Free public screenings, discussions, workshops, and cultural programs were also organized as part of the festival. Talking exclusively to Akashvani News,  Filmmaker Anusha Rizvi shared her views on the importance of such film festivals. She highlighted that such opportunities are rare for Delhi's creative community and platforms like these help bridge the gap by fostering meaningful exchange and collaboration.***

**(S/B- ANUSHA RIZVI in NSD Group)**

***During the film festival, an exhibition was also at display showcasing vintage film posters including Sholay and Hollywood classics, to celebrate cinematic nostalgia from various countries. During the event, films like Dhurandhar, Sitaare Zameen Par, , Pyaasa, Tanvi-the Great , Sirat , Roja and Dear Maa were screened for the visitors. Shivang Misra, Akashvani News, Delhi.***

**SHIVANG/ARZOO/MAIL/0348**

**SHUKLA MP-I 31.03.2026**

**PREZ-BIHAR KARNATAKA VISIT**

President Droupadi Murmu will be on a visit to Bihar and Karnataka beginning today. On the first day of her visit, the President will attend the convocation ceremony of Nalanda University at Rajgir in Bihar.

Tomorrow, President will join the celebrations of the 119$^{th}$ birthday and Guruvandana of Dr Sree Sree Sivakumara Mahaswamiji at Sree Siddaganga Math, in Karnataka's Tumakuru.

**CB/PRIYA/SAMARTH/0432**

**SHUKLA MP-I 31.03.2026**

**MAHAVIR JAYANTI**

Mahavir Jayanti, the birth anniversary of 24th and last Jain Tirthankar Bhagwan Mahavir is being celebrated across the country today. Mahavir Jayanti is considered to be one of the most auspicious day for the Jain community and holds a lot of importance in their religious life. Followers of

Lord Mahavir celebrate this festival by chanting prayers, offering Prasad and participating in chariot processions. More than a festival, it is a heartfelt tribute to a life devoted to compassion, self-restraint, and truth. In a world often clouded by conflict and chaos, Lord Mahavir's eternal message of Ahimsa (non-violence), Satya (truth), and inner awakening shines brighter than ever, guiding countless souls toward a more mindful and harmonious existence.

**NET/0450**

**SHUKLA MP-I 31.03.2026**

**PREZ-MAHAVIR JAYANTI**

President Droupadi Murmu has extended greetings to the countrymen, especially the Jain brothers and sisters on the occasion of Mahavir Jayanti. In her message, President Murmu said that Bhagwan Mahavir's five principles of Ahimsa (non-violence), Satya (truth), Asteya (non-stealing), Brahmacharya (self-control) and Aparigraha (non-possessiveness) - inspire everyone to walk on the right path in life. The President said that by adopting these principles, citizens can make their lives meaningful, bringing positive change in the society. President Murmu further noted that Bhagwan Mahavir raised his voice against the evils prevailing in society and showed the way to a better life and his teachings will always remain relevant. The President urged all to take a pledge to adopt Mahavir 's messages in their lives, continuously striving for the progress of the nation.

**CB/PRIYA/0453**

**SHUKLA MP-II 31.03.2026**

**IPL RESULT**

In IPL cricket, Rajasthan Royals defeated Chennai Super Kings by eight wickets at the Barsapara Cricket Stadium in Guwahati last night. Chasing a target of 128 runs set by Chennai Super Kings, Rajasthan Royals overhauled the score losing just two wickets in 12.1 overs. Vaibhav Sooryavanshi was the top scorer for Rajasthan Royals with a quickfire 52 runs off 17 balls. Yashasvi Jaiswal remained unbeaten with 38 runs. For Chennai Super Kings Anshul Kamboj grabbed both the wickets.

Earlier, Rajasthan Royals won the toss and opted to bowl. Put into bat first, Chennai Super Kings were all out for 127 in 19.4 overs. Jamie Overton with 43 runs was the highest scorer for Chennai Super Kings. For Rajasthan Royals Jofra Archer, Nandre Burger and Ravindra Jadeja scalped 2 wickets each. Nandre Burger was declared Player of the Match.

**CB/NET/0459**

**SANJIO EP-1 30.03.2026**
**JAISHANKAR - EU**

External Affairs Minister Dr S Jaishankar today held a meeting with members of European Parliament, led by Member of the European Parliament Angelika Niebler in New Delhi. In a social media post, Dr Jaishankar said that during the meeting they discussed the new chapter in India-EU ties, and the growing convergence between India and Europe. He also expressed confidence that the European Parliament will be a pillar of support in the new era.

**<><>SAKLEN/SAMARTH/1856 HRS**

**SANJIO EP-I**
**30-03-2026**
**EVE- IMD WEATHER**

Delhi witnessed a fresh spell of rain this afternoon. India Meteorological Department has issued an orange alert for thunderstorms accompanied by lightning and gusty winds over Madhya Maharashtra and Marathwada for the next two to three days. Similar conditions are expected to prevail over Sub-Himalayan West Bengal and Sikkim till 2nd of next month. The Met department has also predicted thunderstorms accompanied by lightning and gusty winds tomorrow over Andhra Pradesh, Chhattisgarh, Jharkhand, Kerala, Mahe, Maharashtra, Odisha, Uttarakhand, Jammu and Kashmir and Ladakh . Similar weather conditions are also expected tomorrow over East Rajasthan, Haryana, Chandigarh, Himachal Pradesh, Karnataka, Konkan, Goa, Madhya Pradesh, Punjab, Tamil Nadu, Puducherry, Karaikal. Telangana, Uttar Pradesh and the North Eastern region.

**<><>PRIYA/ARZOO/ISHANI/2020**